క్లుప్తంగా

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : వెలమ కులస్తులను అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పద్మ నాయక వెలమ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాజ్యాంగం విలువల ప్రకారం నడుచుకుంటామని అధికారం చేపట్టిన ఒక శాసనసభ్యుడు ఇష్టారీతిన మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మాధవ రావు, హనుమంతరావు, వాసుదేవరావు, నాగేశ్వర్ రావు, సుదర్శన్, భరత్, రవీందర్ రావు, మాధవరావు, గోపాల్ రావు పాల్గొన్నారు.

12న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గొల్ల కురుమలకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల నగదు బదిలీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా సహాయకార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్ కోరారు. 12న జరిగే ధర్నా విజయవంతానికై శనివారం అర్వపల్లిలో జీఎంపీఎస్ సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీని ఏడాది నుంచి అమలుచేయకపోవడం శోచనీయమన్నారు. ప్రతి గ్రామంలో పశువైద్యశాలను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జీఎంపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు



డాక్టర్ నగేష్‌ను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్‌నాయక్ కోరారు. కాసర్లపహాడ్ ఏఏంఎం ఆధ్వర్యంలో వేల్పుచర్ల గ్రామంలో శనివారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఇటీవల రెగ్యులర్ వైద్యాధికారిగా నియమితులైన నగేష్‌నాయక్‌ను వైద్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీ వశ్రిత, హెల్త్ అసిస్టెంట్‌లు అనంతుల సరస్వతి, ఊర్మిళ, ఆశా కార్యకర్త జ్ఞానసుందరి పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీది దగా పాలన'

తుంగతుర్తి : రాష్ట్రంలో కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదని, దగా పాలన అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గుడిపాటి వీరయ్య, కడారి దాసు, నాగమల్లు, సుధాకర్, జి.వెంకన్న పాల్గొన్నారు.

పథకాలపై కళాజాతా



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

తుంగతుర్తి : ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కొత్తగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సాయి, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహం అడ్డగింత

మునగాల : మునగాల మండల కేంద్రంలో బాల్య వివాహాన్ని చైల్డ్ హెల్ప్ లైన్, ఐసీడీఎస్ సిబ్బంది అడ్డుకున్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సూపర్‌వైజర్ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మునగాలకు చెందిన ఓ మైనర్ బాలికకు వివాహం చేసేందుకు తన తండ్రి ఏర్పాట్లు చేశాడు. శుక్రవారం సదరు మైనర్ బాలిక ప్రధానం కార్యక్రమం జరుగుతుండగా ఐసీడీఎస్ సిబ్బంది అక్కడికి చేరుకొని వివాహాన్ని అడ్డుకున్నారు. బాలికకు కేవలం 14 ఏళ్లు మాత్రమే ఉన్నందున మేజర్ అయ్యేవరకు వివాహం చేయవద్దని బాలిక తండ్రికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మేజర్ అయ్యేంతవరకు వివాహం జరిపించనని హామీ పత్రం తీసుకున్నారు. దీంతో బాలిక వివాహం నిలిచిపోయింది. కార్యక్రమంలో ఐసీడీఎస్ మునగాల సెక్టార్ బెజవాడ సరిత, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, కమల, మణెమ్మ, మాణిక్యం, రూప, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ జలాలు అందేనా..

- యాసంగికి నీటి విడుదలపై స్పష్టత కరువు
- అయోమయంలో నాన్ ఆయకట్టు రైతులు



నీళ్లు పారుతున్న ఎస్సారెస్పీ కాలువ(ఫైల్)

ఆత్మకూర్ (ఎస్) : నాన్ ఆయకట్టు ప్రాంతమైన ఆత్మకూరు మండలంలో రైతులు గత 7, 8 సంవత్సరాలుగా వరిని అధిక మొత్తంలో సాగు చేస్తున్నారు. ఎస్సారెస్పీ నీరు సమృద్ధిగా చెరువులోకి రావడం, వర్షాలతో చెరువులు నిండి భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మెట్ట భూమిని సైతం పొలాలకు అనుకూలంగా మార్చుకొని వరి సాగు చేపడుతున్నారు. దీంతో మండల వ్యాప్తంగా వరి సాగు ప్రధాన పంటగా మారింది.

అయోమయానికి గురవుతున్న రైతులు..

ఆత్మకూరు మండలంలో రైతులు ప్రధానంగా బోరు బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దాంతోపాటు ఎస్సారెస్పీ నీటిని సద్వినియోగం చేసుకొని వరితోపాటు ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు. కాగా మండలంలో గత యాసంగి సమయంలో రైతులు వరిని సాగు చేయగా ఎస్సారెస్పీ నీళ్లు సకాలంలో రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. అదేవిధంగా ఈ వానాకాలం సీజన్‌లో సైతం ఎస్సారెస్పీ నీటి విడుదలపై స్పష్టత లేకపోవడంతో వెనుకకు సాగుచేసిన వరి పంటలకు నీరందని పరిస్థితి నెలకొంది. అయితే ఈ వేసవి సాగుకైనా నీటిని విడుదల చేస్తారా లేదా అని రైతులు అయోమయానికి గురవుతున్నారు. ప్రాజెక్టుల్లో సమృద్ధిగా నీరు ఉండటం, చెరువులు, కుంటల్లో నీరు పుష్కలంగా ఉండడంతో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నాయి. దీంతో సాగు పనులు ప్రారంభించే సమయంలో నీటి అవసరం అంతగా లేకున్నా పంట మధ్యలో నీటి వినియోగం భారీగా పెరుగుతుంది. ఆ సమయానికి ఎస్సారెస్పీ నీటి అవసరం ఉంటుంది. అయితే ఎస్సారెస్పీ నీటి విడుదలపై స్పష్టత లేకపోవడంతో రైతులు సాగు పనులపై సందిగ్ధంలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి విడుదలపై స్పష్టత ఇవ్వాలని మండల రైతులు కోరుతున్నారు.

నాలుగు ఎకరాలు సాగు చేస్తా



నేను ఎస్సారెస్పీ నీటి ఆధారంగానే వేసవిలో సాగు చేయాల్సి ఉంటుంది. నీటి విడుదలపై స్పష్టత లేకపోవడంతో నారు పోయాలా.. వద్దా అనే అయోమయంలో ఉన్నాం. ఎంతో మంది రైతులు ఇలానే ఉన్నారు. తీరా నారు పోశాక నీళ్లు రాకపోతే నాటుకు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులు నీటి విడుదలపై స్పష్టత ఇవ్వాలి. నీళ్లు వస్తే నాలుగు ఎకరాల వరకు సాగు చేస్తా.

– ఉప్పుల మల్లయ్య, రైతు, ఆత్మకూర్

యూత్ ఎన్నికల్లో ఆర్డీఆర్ ప్యానెల్ విజయం



మాట్లాడుతున్న నాయకులు

భానుపురి : సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి బలపరిచిన ప్యానెల్ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలను ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఆన్‌లైన్‌లో నిర్వహించగా, దామన్న ప్యానల్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు చింతమల్ల రమేష్, కౌన్సిలర్ గండూరి రమేష్, నాగుల వాసు, కరీమ్ బేగ్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం..

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా కరీమ్ బేగ్, పట్టణ అధ్యక్షుడిగా బొడ్డు సాయి కృష్ణ, సూర్యాపేట మండల అధ్యక్షుడిగా దంతాల నరేష్, చివ్వెంల మండల అధ్యక్షుడిగా సమీర్, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడిగా భూక్యా శివ నాయక్, ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా మల్లెపాక అనిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లెడ మాధవ రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా చెరకు వంశీ, కుమార స్వామి, కోడి కుమార్, బాణాల పవన్, ఉపాధ్యక్షులుగా నారాయణ శ్రావ్యరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులుగా మీసాల దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎండీ అక్రం విజయం సాధించారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



భానుపురి : మాట్లాడుతున్న సైదులు

భానుపురి : రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు అన్నారు. శనివారం కొడిదాల కృష్ణ అధ్యక్షతన సూర్యాపేట పట్టణంలో ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా కాలంలో ఆటో, క్యాబ్ కార్మికుల కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని తెలిపారు. పట్టణాలను వదిలి గ్రామీణ ప్రాంతాలకు తరలి వెళ్లారన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం 2019లో మోటార్ వాహన చట్టం తెచ్చి మోటార్ కార్మికులను మరింత ప్రమాదంలో నెట్టిందని తెలిపారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొడిదల కృష్ణ, కుంచం యాదగిరి, తారక రాములు, దరావత్ రాజా, షేక్ ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నూతనకల్ : ఆటో డ్రైవర్ల కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఆటో డ్రైవర్లు ప్లకార్డులను ప్రదర్శించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలు మూలన పడ్డాయని, ఆటో కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, వారికి సంవత్సరానికి రూ.15వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు అశోక్, తునికి వినయ్, పులుసు రవి, మురళి, నాగరాజు, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో అనేక సమస్యలు



రోగులతో మాట్లాడుతున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ హాస్పిటల్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ ప్రదీప్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించారు. ఆస్పత్రిలోని సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హాస్పిటల్‌లో బ్లడ్ టెస్ట్ చేస్తే ఐదు రోజుల వరకు రిపోర్టు రావట్లేదని అన్నారు. తక్షణమే ల్యాబ్‌లో అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు ఇంజక్షన్ ఇచ్చే రూంలో ఎలాంటి రక్షణ లేకుండా ఓపెన్‌గా ఉందని, వారికి సపరేటుగా గది నిర్మించాలని కోరారు. ప్రైవేటు మెడికల్ మాఫియాని అరికట్టి, ప్రభుత్వ హాస్పిటల్‌లో కావాల్సిన అన్ని మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారసాని చంద్రకళ, సూరం రేణుక, సంతోషి మాతా, జయమ్మ, లక్ష్మి, పావని, శ్యామల, రేష్మ, పీవైఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అన్నారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, ఏఎన్‌ఎం జ్యోతి, పీడీ మల్లేష్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగులో సస్యరక్షణ చర్యలపై అవగాహన

పెన్‌పహాడ్ : రైతులు సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నూర్జహాన్‌పేట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు, సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : నూర్జహాన్‌పేటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

డ్రమ్ సీడర్ విధానంపై అవగాహన

పొలంలో నేరుగా డ్రమ్ సీడర్‌తో వరి విత్తడంపై మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా కేవీకే గడ్డిపల్లి ఆధ్వర్యంలో శనివారం దూపహాడ్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులతో మాట్లాడారు. డ్రమ్ సీడర్ విధానంలో కూలీల ఖర్చు తగ్గుతుందని, దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు సీహెచ్ ఐశ్వర్య, కె.అక్షయ, ఎం.అక్షిత, అమూల్య, భావన, భవాని, భవ్య, దీక్షిత, దీప్తిప్రియ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అత్మకూర్(ఎస్) : ప్రపంచ నేల దినోత్సవాల్లో భాగంగా శనివారం అయ్యవారికుంట తండా, మిడతనపల్లి గ్రామాల్లో ఐటీసీ –ఎంఎస్‌కే, గ్రీన్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించారు. గ్రీన్ క్రాస్ సంస్థ అగ్రానమిస్ట్ రాంబాబు, ఇంజనీర్ నవీన్ మాట్లాడారు. భూసార పరీక్షలు నిర్వహించుకుని వాటి ఆధారంగా ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. సేంద్రియ, బయో ఎరువులను వాడితే నేల సారవంతం అవుతుందని తెలిపారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుతామని రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్లు ఇస్రం ఉపేందర్, అనంతుల రవీందర్, రైతులు గుగులోతు కోట్యా, సైదులు, మంగమ్మ, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : దూపహాడ్‌లో డ్రమ్ సీడర్‌పై అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు



అత్మకూర్ (ఎస్) : ప్రపంచ నేల దినోత్సవంలో పాల్గొన్న ఐటీసీ అధికారులు, రైతులు

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్ష



తిరుమలగిరి : దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న దామెర శ్రీనివాస్



నాగారంలో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని టీయూటీఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుమలగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు దీక్షా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షాలో పని చేస్తున్న సిబ్బంది డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమయ్య, శ్రీనివాసాచారి, జి.సోమేశ్వర్ యాదవ్, స్వప్న, శిరీష, రజామున్నీసా, నీరజ, వాణి, కవిత, కళావతి, సునీత, నరేష్, సోమేష్, రాజు, శ్యామ్ పాల్గొన్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

మద్దిరాల : తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శనివారం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కాటే శ్రీనివాస్, రమాకాంత్, మధు, సమ్మయ్య, నాగమణి, సరిత పాల్గొన్నారు.

చివ్వెంల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) ఉద్యోగులు శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. వీరికి డీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు గుగులోతు చీనా నాయక్, నిమ్మల సునీత, వడ్డెపల్లి రవి, డి.సైదా, జమాల్, బి.జానయ్య, పి.రజిత, ఆర్.సతీష్, పి.జోషఫ్, జి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలువురు ఉద్యోగులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట రెండో రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే సైదులు, సుదర్శన్, మల్లికార్జునసాగర్, ఉప్పలయ్య, భాగ్యలక్ష్మి, జానకమ్మ పాల్గొన్నారు.

అర్వపల్లి ఎమ్మార్సీ ఎదుట..

అర్వపల్లి : తమ ఉద్యోగాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు అర్వపల్లిలోని ఎమ్మార్సీ ఎదుట శనివారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ బాలునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎస్‌యూఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, అధ్యక్షురాలు జి.నాగరాణి, వి.జానయ్య, వి.కవిత, చంద్రకళ, బి.సైదులు, మురళీధర్‌రావు, ఆర్.విజయశ్రీ, వి.సరిత, సీహెచ్.రేణుక, ఆంజనేయులు, స్వప్నమేరి, బి.ఏడుకొండలు, వై.భవాని, వి.శేఖర్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరసన

నాగారం : తమను రెగ్యులరైజ్ చేసి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శనివారం నాగారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మండలంలోని పీఆర్‌టీయూ, టీపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కె.చక్రధర్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వి.మల్లయ్య, యుటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.మహేష్, నాయకులు శ్రీనివాస్, రాందాస్, బ్రహ్మం, వెంకన్న, కేఎల్‌ఎస్ రావు, ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు స్వామిగౌడ్, హరిప్రసాద్, కేజీబీవీ ఎస్‌ఓ శిరీన్, సరిత, వెంకటేశ్వర్లు, లత తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు నిరసన దీక్షను చేపట్టారు. దీక్షకు యూటీఎఫ్, డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య, ఉపేందర్, శ్రీను, వెంకన్న, కేజీబీవీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నూతనకల్ : సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులరైజ్ చేయాలని కేజీబీవీ, గురుకుల నాన్ టీచింగ్ సిబ్బంది రాష్ట్ర అధ్యక్షుడు గంటా నాగయ్య, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న అన్నారు. శనివారం మండల రీసోర్స్ కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు వీరస్వామి, కనకం రవీందర్, జటంగి లింగస్వామి, బొడ్డుపల్లి జానకిరాములు, ఎస్.వీరలక్ష్మి, హారిక, అనిత, పద్మ, లలిత, వివిధ ఉపాధ్యాయ సంఘా నాయకులు పాల్గొన్నారు.

దేశంలో సీపీఐది ఘనమైన చరిత్ర



మాట్లాడుతున్న బెజవాడ వెంకటేశ్వర్లు

తుంగతుర్తి : భారతదేశంలో సీపీఐది ఘనమైన చరిత్ర అని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్రభాగాన నిలబడి జైలు జీవితాలు అనుభవించి, ప్రాణత్యాగాలు చేసిన పార్టీ సీపీఐ అని కొనియాడారు. మతోన్మాదులు, విచ్ఛిన్న శక్తుల భారినుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందని తెలిపారు. ఈ నెల 26 నాటికి పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు రామస్వామి, యల్లంల యాదగిరి, పాల్వాయి పున్నయ్య, మణికంఠ, వసంత పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

తుంగతుర్తి : సూర్యాపేట జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరు చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాల సాయిబాబు మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ఏడు నవోదయ పాఠశాలలు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, బీజేపీ నాయకులు ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, రఫీక్, పులిపంపుల సైదులు, భిక్షం, నరేష్, నాగరాజు, రవి, సాయికృష్ణ, నవీన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కాంటాలను త్వరితగతిన నిర్వహించాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని బక్కహేమ్లాతండా, టీక్యాతండాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ మద్దతు ధరను పొందడం కోసం రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. సన్నరకం ధాన్యాన్ని విక్రయించిన రైతులకు బోనస్ సకాలంలో వారి వారి ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



మద్దిరాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు

మద్దిరాల : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. ప్రజాపాలన –ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ తండు వెంకటనారాయణ, ఎంపీఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

పెన్‌పహాడ్ : క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, ప్రధానోపాధ్యాయులు రెడ్యానాయక్, కృష్ణప్రసాద్, పీడీలు రవికుమార్, సునీత, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, గీతారాణి, దివ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో శనివారం సీఎం కప్ క్రీడలను ఎంఈఓ బాలునాయక్, ఎంపీఓ టి.గోపి ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో సీఎం కప్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, హెచ్‌ఎం మధుకర్, పీడీ పి.మల్లేష్, పీఈటీ లలిత పాల్గొన్నారు.

ఫణిగిరి వాసికి డాక్టరేట్



జంపాల రాజేష్

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన జంపాల రాజేష్ న్యాయ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందారు. లీగల్ ఇష్యూస్ రిలేటింగ్ టు బ్యాక్వర్డ్ క్లాసెస్ ఇన్ ఇండియా, స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ స్టేట్ అనే అంశంపై విశ్రాంత ఆచార్య రామారావు పర్యవేక్షణలో పరిశోధనలు చేసినందుకుగాను డాక్టరేట్ లభించింది. శనివారం ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. రాజేష్‌కు డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పీజీఎఫ్ పాఠశాలలో 'సైన్స్ ఫెయిర్'



సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్ గ్రామంలోని పీజీఎఫ్ పాఠశాలలో అగస్త్య వర్చువల్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలతో ఆకట్టుకున్నారు. ప్రయోగం ఉపయోగాలు, నిర్వహణ తదితర విషయాలను తోటి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. పర్యావరణ పరిరక్షణ, మానవ శరీర భాగాలు వాటి పనితీరుతోపాటు వివిధ రకాల ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పీజీఎఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్నం, ఫాదర్ అలెగ్జాండర్, మరియా పుష్పం, జాశ్విని థామస్, సైన్స్ ఉపాధ్యాయులు నాగయ్య, పూర్ణ, అగస్త్య కోఆర్డినేటర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్

కోదాడరూరల్ : జాతీయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో లోక్ అదాలత్‌పై న్యాయవాదులు, పోలీసు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులలో కక్షిదారులు రాజీ పడి తమ ధనాన్ని, సమయాన్ని ఆదా చేసుకోవాలని అన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. కేసుల్లో రాజీపడే విధంగా కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ నాయకులు గట్ల నర్సింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, ఏపీపీ సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.